

# అమ్మాయిలూ ఆలోచించండి

సిహెచ్. మధు

ఒక ఊళ్ళో—

మాల మల్లమ్మ నీళ్ళుపోసుకుంది. అంటే గర్భవతి అయ్యింది. ఊళ్ళోవాళ్ళు ముక్కుమీద వేళ్ళేసుకున్నారు. కొందరి కళ్ళల్లో అగ్నిమెరిసింది. కారణమేమిటంటే— మాల మల్లమ్మకు పెళ్ళి కాలేదు. పెళ్ళి కాకుండా నీళ్ళోసుకుంది.

ఊరివాళ్ళు— దీనికి ఎవరు కారణం? మాల మల్లమ్మ గర్భంలోని శిశువుకు ఎవరు తండ్రి ?— ఎవరూ ఆలోచించలేదు.

ఊరి పెద్దలు ఆలోచించి— పంచాయితీ పెట్టి గ్రామ ప్రతిష్టకు యిది దెబ్బగా నిర్ణయించి— గ్రామంనుంచి వెళ్ళగొట్టారు.

పాపం మల్లమ్మ ఎక్కడో పురుడు పోసుకుంది.

చక్కని కొడుకుని కంది.

పేరు పెట్టింది, సూరయ్య.

* * *

అదే ఊళ్ళో—

“దొర” అంటూ పిలువబడే రంగారెడ్డి

బిడ్డ గర్భవతి అయ్యింది. ఐదు నెలలకు గుర్తించిన ఇంటిల్లిపాదీ ఇంట్లో చిందులు తొక్కారు. ఎందుకంటే - ఆమెకు పెళ్ళి కాలేదు. ఎవరు కారణమో అడిగితే ఆమె చెప్పిన సమాధానం ఎవరికీ రుచించలేదు. అతనికి ఇదివరకే పెళ్ళి అయ్యింది. ఇంకో విషయం-ఆయన తక్కువ కులంవాడు.

వెంటనే కరుణను తీసుకొని పట్నం బండి ఎక్కారు.

ఎబార్షన్ చేస్తే కరుణ ప్రాణానికి ప్రమాదమని డాక్టర్ చెపితే— డబ్బు చెల్లించి— నాలుగు నెలలు ఆసుపత్రిలో ఉంచితే ఒక నాడు కరుణ చంద్రుడి వంటి బాబుని కంది.

అయితే అది వంశ ప్రతిష్టకు సంబంధించిన సమస్య. రంగారెడ్డి ఆలోచించి—

అబ్బాయిని అనాధ శరణాలయంలో చేర్చాడు.

కరుణ ఏడ్చింది.

వాళ్ళు అబ్బాయికి పేరుపెట్టారు, నూతన్.

ఈ కధ ఊళ్ళో వాళ్ళకి తెలియదు.

* * *

పదేళ్ళ తర్వాత—

బడికెళ్ళిన సూరయ్యను పాఠమేదో సరిగా చదవలేదని నాలుగు దెబ్బలంటించాడు పంతులు.

ఇంటికొచ్చిన సూరయ్య తల్లి ఒడిలో తలదూర్చి ఏడ్చాడు. తల్లి ఓదార్చింది.

స్కూలుకెళ్ళిన నూతన్‌ను ఏదో చిన్న తప్పుచేసిన నేరానికి బెత్తంతో కాళ్ళమీద నాలుగువేశాడు టీచర్.

రూమ్ కొచ్చి మోకాళ్ళమధ్య తలవుంచి, వెక్కి వెక్కి దుఃఖించసాగాడు.

ఓదార్చే వారు లేరు.

సూరయ్య తల్లిఉన్న 'పిల్లవాడు'

నూతన్ తల్లిలేని 'పిల్లగాడు.'

వచ్చేవారమే ప్రారంభం

ప్రజాతంత్ర బాలపాఠకుల కోసం

## రాజు - పేద

పిల్లల సీరియల్ నవల